క్లుప్తంగా

కౌలు రైతుల సంక్షేమానికి కృషి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో కౌలు రైతులకు, సాగుచేసే వారికి రైతుబంధు, బీమా సౌకర్యం, సబ్సిడీ ఇవ్వాలని తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో పలు డిమాండ్లను ఆమోదించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ఆర్థికసాయం రూ.10 లక్షలు అందించాలని, రుణాలను కూడా మాఫీ చేయాలన్నారు. రైతుల రుణమాఫీ డబ్బులు ఒకేసారి చెల్లించి వడ్డీభారం వారిపై పడకుండా చూడాలని, విత్తనాలు, ఎరువుల్లో కల్తీ లేకుండా తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు. సమితి అధ్యక్షులు వోర్సు ఇంద్రసేన, కోశాధికారి ఎస్.సూర్యకిరణ్, రైతు సదస్సు నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఎం.రఘునాథ్ తదితరులున్నారు.

భావితరాలకు దేశ సంస్కృతిని తెలియజేయాలి



మాట్లాడుతున్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్

ముషీరాబాద్: దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ.. భావితరాలకు తెలియజేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ అన్నారు. ఆదివారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బీజేవైఎం నగర అధ్యక్షుడు మద్దూరి శివాజీ అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా ఆలే భాస్కర్ పాల్గొని మాట్లాడారు. బీజేవైఎం నగర మాజీ అధ్యక్షులు వినయ్‌కుమార్, మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, అధికార ప్రతినిధి రాంరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పరిమళ్‌కుమార్, సత్యనారాయణ మూర్తి తదితరులున్నారు.

చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి



కాచిగూడ: పార్లమెంట్‌లో మహిళాబిల్లు పెట్టి బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని అఖిల భారత పద్మశాలీ సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల అన్నారు. ఆదివారం నారాయణగూడ పద్మశాలీ భవన్‌లో జరిగిన పద్మశాలీ మహిళా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చట్ట సభల్లో మహిళలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. చిలువేరు సునిత, మిర్యాల విశ్వరేఖ, బండారి లక్ష్మి, పద్మ, గాడిపెల్లి సంధ్య, పులిజాల రేణుక, బొమ్మ ప్రవళిక, స్రవంతి, బిల్లా దీపిక, తిరుమల, శోభ, స్వర్ణలత, వాణి, అశ్విని, గీత, విద్య, చేతన, జ్యోతి, లక్ష్మి, పూర్ణిమ, ఉషా తదితరులున్నారు.

అవార్డు ప్రదానం

చిక్కడపల్లి: తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాదీక్షితులు కళావేదికలో జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. రాచకొండ డీసీపీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పురస్కారాలను ప్రదానం చేసి మాట్లాడారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లోని వివిధ రంగాల నుంచి ఎంపిక చేసిన ప్రముఖులు జంగన్నగౌడ్, స్వప్నరాజ్, మోత్కుపల్లి జ్యోతిర్మహిరెడ్డి తదితరులకు పురస్కారాలను ప్రదానం చేసి సన్మానించారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ నిర్వహణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

అంబర్‌పేట్ /ముషీరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను పలు పార్టీలు ఘనంగా నిర్వహించాయి. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ సమైక్యతా దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల న్యూ డెమోక్రసీ నేతలు విద్రోహ దినమని నిరసన తెలిపారు. అన్ని పార్టీలు మువ్వన్నెల రెపరెపలతో జాతీయ స్ఫూర్తిని చాటారు.

– అంబర్‌పేట్/ ముషీరాబాద్ జోన్ బృందం



బర్కత్‌పుర బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న గౌతంరావు



ముషీరాబాద్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



6 నంబరు చౌరస్తాలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి



బాగ్‌అంబర్‌పేట్‌లో మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి



బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్‌రావు



సుందరయ్య పార్కు వద్ద పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్



డీడీ కాలనీలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



నింబోలిఅడ్డలో కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్



జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్



అశోక్‌నగర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు



ఆవిష్కరిస్తున్న ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

కాంగ్రెస్ బహిరంగ సభకు తరలిన నేతలు



అంబర్‌పేట నుంచి తరలివెళ్తున్న నేతలు




కాంగ్రెస్ ర్యాలీని ప్రారంభిస్తున్న నగేష్‌ముదిరాజ్


అంబర్‌పేట: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బహిరంగ సభకు అంబర్‌పేట నియోజకవర్గం నుంచి ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆదివారం అంబర్‌పేట నుంచి ర్యాలీగా బయలుదేరి తుక్కుగూడలోని బహిరంగ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, గడ్డం శ్రీధర్‌గౌడ్, రామ్మోహన్‌రావు, జమీర్, మహ్మద్, ఫరీద్, సుధాకర్, ప్రభాకర్ తదితరులున్నారు.

ముషీరాబాద్: నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ నాయకుల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. సీనియర్ నాయకులు కేశవ్, అంజిరెడ్డి, అంజయ్యగౌడ్, సమద్, వరదరాజు, ధర్మేందర్, సాయిబాబా, సంజీవరెడ్డి, భూషణం, జి.ఎన్.చారి, రామకృష్ణ, అభిషేక్‌రెడ్డి, నవీన్, ఇబ్రహీం, ఖరీం, నరసింహ, రమేష్, పట్నం నాగభూషణంగౌడ్ ఆధ్వర్యంలో మురళీమోజెస్, జయకుమార్, నర్సింహ్మారెడ్డి, లలిత, ఉష, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్ కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



నారాయణగూడలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్



పాత నల్లకుంటలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలతో నీరు కూడా కలుషితమవుతుందన్నారు. డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి జావిద్, ఎస్‌ఎఫ్‌ఐ అశోక్‌రెడ్డి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట: ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించి పూజించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. ఆదివారం పాత నల్లకుంటలో మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పులిజాల గెల్వయ్య, కొండారెడ్డి, ఎన్‌సీపీ అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయుడు, వీరయ్య, శంకరం, విశ్రాంత సీఈ రామకృష్ణారావు, కృష్ణ బాబు, డాక్టర్ అమర్‌నాథ్, శ్రీనివాస్‌రావు, సుకుమార్, సంగీత, నగేష్ తదితరులున్నారు.

అంబర్‌పేట: పర్యావరణహితానికి మట్టి గణపతిని ప్రతిష్టించాలని మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి అన్నారు. అంబర్‌పేట మహంకాళి ఆలయం వద్ద మట్టి గణపతులను ఆమె పంపిణీ చేశారు. గిరిధర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ముషీరాబాద్: రాంనగర్ మీ సేవా కేంద్రం వద్ద బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు దోహదం చేస్తాయని పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో పలు బస్తీ ప్రజలకు ఆయన మట్టి విగ్రహాలను అందజేశారు. రాజు, పర్వతాలు, నాగసాయి, దశరథ్, రమేష్, వేణు, శ్రీనివాస్ తదితరులున్నారు.

'విశ్వాన్ని సృష్టించింది విశ్వకర్మ భగవానుడే'.. !

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విశ్వాన్ని సృష్టించింది విశ్వకర్మ భగవానుడే అని తెలంగాణ బీసీ కమీషన్ సభ్యులు సీ.హెచ్.ఉపేంద్రచారి అన్నారు. ఆదివారం సుందరయ్య పార్కులో విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్కులో తెల్ల ఉప్పలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. సమస్త సృష్టిని దేవశిల్పి విశ్వకర్మ భగవానుడు సృష్టించారని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, విశ్వకర్మ భగవాన్ రాష్ట్ర అధ్యక్షుడు మధన్‌మోహన్, ఉపాధ్యక్షులు బైరోజు రవీందర్‌చారి, నవీన్‌చారి, వివేకానందచారి, ముఠా జైసింహ, వెంకటకృష్ణ, రమేష్‌రెడ్డి, జానయ్య, భాస్కరచారి తదితరులున్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్, శ్రీధర్‌చారి తదితరులు

ముషీరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం కులవృత్తులు, చేతివృత్తుల వారికి మేలు చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ అన్నారు. ఆదివారం విశ్వకర్మ యోజన పథకం ప్రారంభోత్సవాన్ని వీక్షించేందుకు ముషీరాబాద్‌లోని హెరిటేజ్ ఫంక్షన్‌హాల్‌లో ఓబీసీమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు ఆధ్వర్యంలో భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. కార్పొరేటర్ రచనశ్రీ, సర్వేపల్లి శ్రీనివాస్, వినయ్‌కుమార్, జమాల్‌పురి నందు, భరత్‌గౌడ్, ఉమేష్, బద్రినారాయణ, అరుణ్, నర్సింహ తదితరులున్నారు. విశ్వకర్మయే జగత్ సృష్టికర్త అని ముషీరాబాద్ సీఐ జహీంగీర్‌యాదవ్ అన్నారు. ముషీరాబాద్ గౌరీశంకర్ ఆలయం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు సుప్రియానవీన్‌గౌడ్, రవిచారి, బీఆర్‌ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ, ఆలయ కమిటి చైర్మన్ శ్రీధర్‌చారి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రీధర్‌చారి, బీబీనగర్ రవిచారి, రాజేష్, చంద్రమౌళి, రాజు తదితరులున్నారు.

ఘనంగా శీలం లక్ష్మారెడ్డి వర్ధంతి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: డెమాక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శీలం లక్ష్మారెడ్డి వర్ధంతి సభ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. మార్కిస్ట్ మేధావి, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న గొప్ప నాయకుడు లక్ష్మారెడ్డి అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించడమే నిజమైన నివాళి అన్నారు. డీటీఎఫ్ అధ్యక్షుడు సోమయ్య, ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, కె.రవిచంద్ర, రఘుశంకర్, ఎం.రాఘవచారి, ఎం.గంగాధర్, ఎం.ఎస్.కిష్టప్ప, ఎస్.ఎస్.ఎస్.శర్మ తదితరులున్నారు.

పుస్తకావిష్కరణ

కాచిగూడ: గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు అన్నారు. కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'శ్రీ వినాయక వ్రతకల్పం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మహాసభ ప్రతినిధులు వినోద్‌కుమార్, మాణిక్ ప్రభు, గోపాల రాధాకృష్ణ, రమణాకర్, హజారి రామ్మోహన్, మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాల శ్రీనివాస్, వామన్, నాగరాజు, వెంకట్‌రావు, సుదర్శన్ తదితరులున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎం. చిమ్నా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా - ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి (35) రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌పై వృద్ధుడి మృతి

నల్లకుంట: ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై కె. రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో విద్యానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన ఓ గుర్తు తెలియని యాచకుడు (50–55) అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. గమనించిన సమీపంలోని ఓ కిరాణ షాప్ యజమాని పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా.. అప్పటికే అతడు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికీ తరలించారు.

తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: నియోజకవర్గంలో దశలవారీగా తాగునీరు, డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్ బాపూనగర్‌లో రూ.6.50 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అనంతరం కార్పొరేటర్‌తో కలిసి పాదయాత్ర చేపట్టి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సిద్ధార్థ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్‌ముదిరాజ్ తదితరులున్నారు.

'రాష్ట్రాలపై భారం మోపుతున్న కేంద్రం'

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు, నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకుంటూ.. రాష్ట్రాలపై భారం మోపుతుందని బీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంబాబుయాదవ్ విమర్శించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ల ప్రతినిధుల రాష్ట్రస్థాయి సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సభకు మేలక రవి అధ్యక్షత వహించగా.. రాంబాబుయాదవ్, కనీస వేతనాల సలహా మండలి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్‌లకు తక్షణమే వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్ధిరాజు, కె.రవి, చంద్రశేఖర్, లింగానాయక్, కేశవులు, యాదయ్య, చెన్నప్ప, దయామణి, కృష్ణవేణి, స్వప్న తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

ముషీరాబాద్: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్ల గడిచినా హామీని నిలబెట్టుకోలేకపోయిందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జున్ను కనకరాజు మాదిగ, టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు, రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మర్మముల మల్లేష్ మాదిగలు ఆరోపించారు. ఈ నెల 18 నుంచి నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును ఆమోదించని పక్షంలో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ నెల 21, 22వ తేదీలలో చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీఎంఆర్పీఎస్ నేతలు గౌటిగిరిచారి మాదిగ, అసాది రాజు, ప్రశాంత్, విజయ్, ధీరజ్, వెంకట్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నేతలు, జెర్రిపోతుల శ్రీనివాస్, శ్రీకాంత్‌గ, చంద్రప్రకాష్, నరేష్ రాజు, గణిత, గాయత్రి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

అంబర్‌పేట: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ ఎంఎస్‌ఎఫ్ నాయకులు దీక్ష చేపట్టారు. ఆదివారం అంబర్‌పేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఎంఎస్‌ఎఫ్ నాయకులు విజయ్ మాదిగ, మహేష్, బాలస్వామి, మహేందర్, శ్రీకాంత్, యేగేష్ తదితరులున్నారు.

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తాం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ సాయుధ పోరాట వారసత్వ పోరాటాన్ని కొనసాగిస్తామని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడి, పీడనం నుంచి విముక్తి కలిగిందన్నారు. ఎంసీపీఐయూ నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తుకారామ్‌నాయక్, కళావతి, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలి



కాచిగూడ: హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్ ఏర్పాటు చేయాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, క్రిమినల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్‌రావు దేశ్‌పాండే అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌కు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. ఆదివారం బర్కత్‌పురలోని సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు నిర్వహించుకుంటున్న సందర్భంగా హైదరాబాద్‌లో సౌత్ ఇండియాలోని తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడంతో సుప్రీంకోర్టుకు వెళ్లే భారం తగ్గుతుందన్నారు. సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, సతీష్, రాజ్‌కుమార్, ప్రవళిక, సుదర్శన్, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.